
RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
జనవరి : 02 గురువారం సంపుటి : 29 సంచిక : 02



2లో


## టీడీపీ కార్యాలయంలో అట్టహాసంగా నూతన సంవత్సర వేడుకలు

# వైసీపీ కార్యాలయంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

### - ప్రత్యేక ఆకర్షణగా భారీ కేక్, గజమాల



### - వేడుకల్లో పాల్గొన్న చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి



అగ్ని న్యూస్,మార్కాపురం (జనవరి 01):

వైసీపీ ఆధ్వర్యంలో స్థానిక జవహర్ నగర్ కాలనీ లో ఉన్న పార్టీ కార్యాలయంలో 2025 కొత్త సంవత్సర వేడుకలు ఘనంగా సాగాయి. వేకువజాము నుంచే పార్టీ కార్యకర్తలు, అభిమానులు తరలి వచ్చారు.పార్టీ నాయకులు ఏర్పాటు చేసిన భారీ కేక్ ను పార్టీ సమన్వయ కర్త,మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు,ఒంగోలు పార్లమెంట్ సమన్వయ కర్త పార్టీ కేంద్రకమిటీ నేత చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే జంకే వెంకటరెడ్డి లతో కలిసి కట్ చేసి వేడుకలు చేపట్టారు. మార్కాపురం నియోజకవర్గ నలుమూలల నుంచి మార్కాపురం మున్సిపాలిటీ,మార్కాపురం రూరల్, తర్లుపాడు,కొనకనమిట్ల, పొదిలి మండలాల నుంచే కాకుండా వివిధ ప్రాంతాల నుంచి కూడా నాయకులు,కార్యకర్తలు, అభిమానులు వేలాదిగా తరలివచ్చారు. అన్నా రాంబాబు కు,చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కిశుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో జగనన్న పట్ల,మార్కాపురంలో అన్నా రాంబాబు పట్ల ప్రజల్లో తంగని,చెరగని అభిమానం ఉందన్నారు.అన్నా రాంబాబు నాయకులకు,ప్రజలకు శుభాకాంక్షలు తెలుపుతూ ఈ సంవత్సరం అన్ని వర్గాలకు మేలు జరగాలని కోరారు.పేద,బడుగు,బలహీన ప్రజల అభ్యున్నతి ఎజెండాగా తమ అధినేత జగనన్న పార్టీని స్థాపించారని, 2లో

## కోలాహలంగా కందుల ఇంట నూతన సంవత్సర వేడుకలు





అగ్ని న్యూస్,మార్కాపురం (జనవరి 01):

ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఇంటి వద్ద నిర్వహించిన 2025 నూతన సంవత్సర వేడుకలలో మార్కాపురం నియోజకవర్గ వ్యాప్తంగా పెద్ద ఎత్తున టీడీపీ, జనసేన, బీజేపీ శ్రేణులు పాల్గొని వారికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన మార్కాపురం నియోజకవర్గ ప్రజలకు, టీడీపీ, జనసేన, బీజేపీ శ్రేణులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈసారి శాసనసభ్యుల వారి పిలుపు మేరకు మెజారిటీ భాగం ప్రజలు, అధికారులు పూలదండలు, బొకే లకు బదులుగా వినూత్నంగా నోట్ బుక్ లు, పెన్నులు ఇచ్చి శాసనసభ్యులు వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. త్వరలోనే ఈ నోట్ బుక్ లు, పెన్నులు పేద విద్యార్థులకు అందజేయనున్నారు.

## సందడిగా ఎమ్మెల్యే తాటిపర్తి ఇంట నూతన సంవత్సర వేడుకలు

### - కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే తాటిపర్తి



అగ్ని న్యూస్,యర్రగొండపాలెం (జనవరి 01): యర్రగొండపాలెం శాసనసభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్ కార్యాలయం లో జరిగిన 2025 నూతన సంవత్సరం వేడుకలలో నియోజకవర్గ వ్యాప్తంగా పెద్ద ఎత్తున వైసిపి శ్రేణులు పాల్గొని వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. 2లో

## టీడీపీ కార్యాలయంలో అట్టహాసంగా నూతన సంవత్సర వేడుకలు

**మొదటి పేజి తరువాయి**

అగ్ని న్యూస్,యర్రగొండపాలెం (జనవరి 01): ఇది ప్రజా ప్రభుత్వమని ప్రతి ఒక్కరికి మన ప్రభుత్వం అండగా ఉంటుందని ఎర్రగొండపాలెం తెదేపా ఇంచార్జ్ గూడూరు ఎరిక్షన్ బాబు అన్నారు.. నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా ఐదు మండలాలకు చెందిన తెదేపా సానుభూతిపరులు నాయకులు కార్యకర్తలు అధికారులు పెద్ద ఎత్తున హాజరై ఎమ్మెల్యేకు శుభాభినందనలు తెలిపారు. మన ప్రభుత్వం రాష్ట్రంలో ప్రతి ఒక్కరికి మేలు చేకూర్చడానికి అనేక సంక్షేమ పథకాలనుప్రవేశపెట్టిందని ఇటువంటి ప్రభుత్వాన్ని ఆదరిద్దామని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. అనంతరం నియోజకవర్గానికి చెందిన పలువురు ఆయనకు శుభాకాంక్షలు అందజేశారు.

## వైసీపీ కార్యాలయంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు


**మొదటి పేజి తరువాయి**

పార్టీకి, నాయకునికి తిరుగులేని ఆదరణ ఉందన్నారు.మాజీ ఎమ్మెల్యే జంకె వెంకట రెడ్డి మాట్లాడుతూ జమిలీ ఎన్నికలు వచ్చినా ఏ ఎన్నికలు వచ్చినా వైసీపీదే గెలుపు అని స్పష్టం చేశారు. కార్యక్రమంలో నాయకులు షంషీర్ ఆలీబేగ్, చిర్లంచర్ల బాల మురళీకృష్ణ, ఇస్మాయిల్, చాతరాజుపల్లి అంజమ్మ శ్రీనివాస్, డాక్టర్ కనకదుర్గ తదితరులు పాల్గొన్నారు.

## సందడిగా ఎమ్మెల్యే తాటిపర్తి ఇంట నూతన సంవత్సర వేడుకలు

**మొదటి పేజి తరువాయి**

ఈ సందర్భంగా వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన నియోజకవర్గ ప్రజలకు, వైసిపి శ్రేణులకు శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ విడత శాసనసభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్ పిలుపు మేరకు మెజారిటీ భాగం ప్రజలు, వైసిపి నాయకులు పూలదండలు,బుకే లకు బదులుగా వినూత్నంగా నోట్ బుక్ లు, పెన్నులు ఇచ్చి శాసనసభ్యులు చంద్రశేఖర్ కి శుభాకాంక్షలు తెలియజేశారు. త్వరలోనే ఈ నోట్ బుక్ లు, పెన్నులు పేద విద్యార్థులకు అందించడం జరుగుతుంది అని ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ తెలియజేశారు.






## మాజీ ఏ ఏం సి చైర్మన్ చప్పిడి రామలింగయ్య మృతి

### - సంతాపం తెలిపిన ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి

అగ్ని న్యూస్,పొదిలి (జనవరి 01): ఏఎంసీ మాజీ చైర్మన్ చప్పిడి రామలింగయ్య పొదిలి పట్టణంలోని స్వగృహంలో మంగళవారం రాత్రి గుండెపోటుతో స్వర్గస్తులయ్యారు.బుధవారం వారి భౌతికకాయాన్ని స్వగ్రామమైన కొనకనమిట్ల మండలంలోని చినమనగుండం గ్రామంలోని స్వగృహానికి తరలించారు.వారి భౌతికకాయాన్ని మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి సందర్శించి నివాళులర్పించి తీవ్ర సంతాపం తెలియజేశారు.చప్పిడి రామలింగయ్య తనకు అన్నలాంటి వారిని సరైన సమయంలో మంచి సలహాలు వారి నుండి పొందేవాడినని చినమనగుండం గ్రామ సర్పంచిగా, కొనకనమిట్ల మండల పార్టీ అధ్యక్షునిగా, పొదిలి ఏఎంసి చైర్మన్ గా ఆదర్శవంతంగా ప్రజల కోసమే పని చేశారని గుర్తుచేశారు.గత 35 సంవత్సరవ ఖలుగా తెలుగుదేశం పార్టీకి ఎంతో కష్టపడి పని చేశారని అటువంటి వ్యక్తి ఈరోజు మనలో లేకపోవడం మన దురదృష్టమని తీవ్ర విచారం వ్యక్తం చేశారు. వారి కుటుంబ సభ్యులకు అండగా ఉంటానని వారిని ఓదార్చారు.



**SK.YOUNIS**
**APGB PO**
**1131012641**



**SK.SUHAIL HAMAD**
**APGB CLERK**
**1122006637**

## బ్యాంకు ఉద్యోగులుగా ఎంపికైన రేస్ విద్యార్థులు

అగ్ని న్యూస్,మార్కాపురం (జనవరి 01):

ఇనిస్టిట్యూట్ ఆఫ్ బ్యాంకింగ్ పర్సనల్ సెలక్షన్ (ఐబీపీఎస్) బుధవారం ప్రకటించిన ఫలితాలలో పట్టణంలోని రామానుజన్ అకాడమీ ఆఫ్ కాంపిటీటివ్ ఎగ్జామ్స్ (రేస్) కోచింగ్ సెంటర్ నందు శిక్షణ పొందిన షేక్ యూనస్ ఏపీజీబీ బ్యాంకులో స్కేల్ వన్ ఆఫీసర్ గా, షేక్ సోహైల్ అహ్మద్ ఏపీజీబీ బ్యాంకులో క్లర్క్ గా ఎంపికైనట్లు ఆ సంస్థ గౌరవ సలహాదారులు సయ్యద్ అబ్దుల్ ఖాదర్ జిలాని, సంస డైరెక్టర్ బత్తుల లక్ష్మీనారాయణ లు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విజేతలను ఘనంగా సన్మానించారు. రేస్ ఇన్స్టిట్యూట్లో అత్యుత్తమ శిక్షణ, పరీక్షల నిర్వహణ, పరీక్ష పేపర్ల వివరణ, తరగతులు క్రమం తప్పకుండా నిర్వహించడం వల్ల తాము ఉద్యోగాలు పొందినట్లు విజేతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రేస్ సంస్థ అధ్యాపకులు నాగేశ్వరరావు, సుబ్బయ్య, నరసయ్య, సత్యనారాయణ, వెంకట్, ఇతర అధ్యాపకులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.




ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## ఎమ్మెల్యే తాటిపర్తి ఇంట కిటకిటలాడిన జనం



అగ్నిన్యూస్,యర్రగొండపాలెం(జనవరి1):

నియోజకవర్గ కేంద్రంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. స్థానిక శాసనసభ్యులు రాష్ట్ర వైఎస్ఆర్ సీపీ అధికార ప్రతినిధి తాటిపర్తి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో ఐదు మండలాలకు చెందిన ప్రజలు వైఎస్సార్సీపీ శ్రేణులు నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. శాసనసభ్యులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు అందించారు. హాజరైన కార్యకర్తలు అధికారులకు నాయకులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రతి ఒక్కరిని కలిసి ప్రత్యక్షంగా వారికి అభినందనలను ఎమ్మెల్యే అందించారు. నియోజకవర్గంలోని ఐదు మండలాలకు చెందిన ప్రజలు, నాయకులు, కార్యకర్తలు అధిక మొత్తంలో హాజరయ్యారు.

## కంభం మండల బిజెపి అధ్యక్షుడిగా బాదం కిషోర్



అగ్ని న్యూస్,కంభం (జనవరి 01):

భారతీయ జనతా పార్టీ ప్రకాశం జిల్లా కోశాధికారి బాదం మనోహర్ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ కంభం మండల బిజెపి పార్టీ అధ్యక్షుడిగా బాదం కిషోర్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పళ్లెం శ్రీనివాసులు,సెట్లం మురహరి, సాయి రెడ్డి, వేముల శ్రీనివాసులు, శివ నాగేంద్ర, సంజీవన వెంకటేశ్వర్లు, కనుమల్లపూడి బాలసుబ్బయ్య, చెన్నకేశవులు, పులిపాటి మహేశ్రామ గురవయ్య, పలువురు బీజేపీ కార్యకర్తలు నాయకులు పాల్గొని బాదం కిషోర్ కు శుభాకాంక్షలు తెలిపారు.

## నూతన సంవత్సరం పార్టీకి, నేతలకు కార్యకర్తలకు శుభం జరగాలి

### - వైసీపీ మైనార్టీ రాష్ట్ర కార్యదర్శి సయ్యద్ గౌస్ మోహిద్దీన్



అగ్నిన్యూస్, పెద్దారవీడు(జనవరి 1): నూతన 2025వ సంవత్సరంలో వైసీపీ నూతన ఉజ్వల భవిష్యత్తును సంతరించుకొని తద్వారా పార్టీ నేతలు, కార్యకర్తలకు మేలు జరగాలని ఆ పార్టీ మైనార్టీ రాష్ట్ర కార్యదర్శి సయ్యద్ గౌస్ మోహిద్దీన్ ఆకాంక్షించారు. పార్టీనేతలకు కార్యకర్తలకు మార్కాపురంం పట్టణ ప్రజలకు ఆయన నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నూతన ఏడాదిలో పార్టీకి ఉజ్వల భవిష్యత్తు తథ్యమని, ఇది ప్రజల నిర్ణయమని ఆయన వెల్లడించారు. పార్టీలో సమర్థవంతమైన నేతలున్నారని, తమ మార్కాపురంకు కూడా సమర్థులైను , ప్రజలను పార్టీ నేతలు, కార్యకర్తలను కలుపుకొనిపోయే నాయకులు జంకె వెంకటరెడ్డి, అన్నా రాంబాబు ఉండటం పార్టీకి ఉజ్వల భవిష్యత్తు తీసుకొస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి నేతృత్వం అన్నా రాంబాబు నాయకత్వంలో నూతన ఏడాదిలో వైసీపీ మార్కాపురం నియోజకవర్గంలో దూసుకెళ్లడం తథ్యమని ఆయన వెల్లడించారు.



## ఘోర రోడ్డు ప్రమాదం

### - ఇరువురు మృతి... మరొకరి పరిస్థితి విషమం

(అగ్ని ప్రతినిధి,చిలకలూరిపేట)

కొత్త సంవత్సరంలో మార్టూరు మండలం రాజుపాలెం డొంక వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇరువురు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందారు. ఒక మహిళకు తీవ్ర గాయాలై విషమ పరిస్థితుల్లో ఆసుపత్రిలో చికిత్స పొందుతుంది. ఈ సంఘటనకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి.బాపట్ల జిల్లా మార్టూరు వైపు వెళుతున్న ముగ్గురు వ్యక్తులు లారీని ఢీ కొనడంతో ఈ ప్రమాదం జరిగిందని 108 సిబ్బంది ప్రాథమిక సమాచారం తెలిపారు. విజయనగరంకు చెందిన కొల్లి రాంబాబు, విజయవాడకు చెందిన పల్లెపు గోపి, కొల్లి ఉమా ముగ్గురు కలిసి బైక్ పై మార్టూరు జాతీయ రహదారి వైపు వెళుతున్నారు. అయితే లారీ వీరిని ఢీకొందా? లారీ నీ వీరు ఢీకొన్నారా అనేది మాత్రం తెలియలేదు. ఈ ప్రమాదంలో విజయనగరం చెందిన కొల్లి రాంబాబు, విజయవాడకు చెందిన పల్లపు గోపి అక్కడికక్కడే మృతి చెందారు. కొల్లి ఉమా అనే మహిళకు తీవ్ర గాయాలు కావడంతో 108 సిబ్బంది చిలకలూరిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ప్రాథమిక చికిత్స అనంతరం వేరే ఆసుపత్రికి తరలించారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :


అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి

కేవలం 499/- మాత్రమే only soft copy

## నూతన సంవత్సర వేడుకలలో పేదలకు దుప్పట్లు పంపిణీ

### - పాల్గొన్న జనసేన నాయకులు ఇమ్మడి కాశీనాథ్





అగ్ని న్యూస్, మార్కాపురం (జనవరి 01):

పట్టణంలోని కంబం రోడ్ నాగుల పుట్ట శ్రీ వీరాంజనేయస్వామి వారి దేవస్థానం నందు నూతన సంవత్సరం సందర్భంగా దేవస్థాన కమిటీ ప్రెసిడెంట్, జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి బొందిలి కాశీరామ్ సింగ్, వైస్ ప్రెసిడెంట్, జిల్లా కార్యదర్శి శిరిగిరి శ్రీనివాసులు ల ఆధ్వర్యంలో జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇంచార్జ్ ఇమ్మడి కాశీనాథ్ చేతుల మీదుగా బీద ప్రజలకు దుప్పట్లు, అల్పాహార పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు విజయరావు నరసింహారావు, పిన్నెబోయిన శ్రీనివాసులు, బెల్లంకొండ రామకృష్ణ,కంబం వెంకట రమణ, షఫీ, శివ సింగ్, దేవస్థాన కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

అగ్నిన్యూస్,ఎర్రగొండపాలెం (జనవరి1):

నియోజకవర్గ కేంద్రమైన ఎర్రగొండపాలెం పట్టణంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ప్రజలు, నాయకులు, కార్యకర్తలు అధికారుల గృహాలకి చేరుకొని వారికి శుభాభినందనలు అందజేశారు. స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ బాలకిషోర్ కు సిబ్బందితోపాటు ప్రజలు అభినందనలు తెలిపారు. పోలీస్ స్టేషన్లో ఎస్సై చౌడయ్య, సి ఐ సి హెచ్ ప్రభాకర్ రావుకు పోలీసు సిబ్బందితోపాటు స్థానిక ప్రజలు అభినందనలు తెలిపారు. వీరితోపాటు మండల కేంద్రంలో సంబంధిత అధికారులను కలిసి శుభాకాంక్షలు అందించారు.

## ఎమ్మెల్యే కందుల ను ఘనంగా సత్కరించిన ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది



అగ్ని న్యూస్, మార్కాపురం (జనవరి 01) : నూతన సంవత్సర వేడుకలలో భాగంగా ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ని, మార్కాపురం ఎంపీడీవో కార్యాలయం సిబ్బంది ఘనంగా సత్కరించి, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఎంపీడీవో శ్రీనివాస్ నేతృత్వంలో ఎమ్మెల్యే కందుల ను మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## పలువురు నాయకులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ఎం ఎన్ రెడ్డి



అగ్ని న్యూస్,మార్కాపురం (జనవరి 01 ): నూతన సంవత్సర వేడుకలలో భాగంగా రైల్వే డిఆర్ యు సిసి మాజీ మెంబర్ ఎంఎన్ రెడ్డి, పలువురు ముఖ్య నాయకులను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. మాజీ శాసనసభ్యులు కేపీ కొండారెడ్డి, జంకె వెంకటరెడ్డి ,మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ గుంటక సుబ్బారెడ్డి , జనసేన మార్కాపురం ఇన్చార్జి ఇమ్మడి కాశీనాథ్, వెన్న హనుమా రెడ్డి, మార్కాపురం సిఐ సుబ్బారావు తదితర ప్రముఖులను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ షేక్షావలి, కౌన్సిలర్ కసెట్టి నగేష్,షేక్ అన్వర్ హుస్సేన్, రాచమడుఇు బాలకృష్ణ, కళ్ళు ఇురవయ్య, ఉదయ్ కుమార్ పాల్గొన్నారు.

Certified Mutual Fund Distributor & Financial Consultant



RAMESH MAGULURI

Cell: +91 90193 19694

Services:

- Mutual Funds (SIP/SWP/Lumpsum/Combo Plans/STP/Goal Based Investments)
- Mini PMS
- All Kind of Insurances
- Financial Planning
- Review of Portfolio in Regular intervals
- Handholding until u reach ur financial goals
- Free Consultation

# షాపు యజమాని నిజాయితీ



అగ్ని న్యూస్, మార్కాపురం (జనవరి 01):

పట్టణం లోని ఆర్టీసి బస్టాండు ఎదురుగా ఉన్న ఎన్ఎస్ కాంప్లెక్సులో నాలుగు రోజుల క్రితం ఓ వ్యక్తి బంగారు ఉంగరాన్ని పోగొట్టుకున్నాడు. మహేష్ కి చెందిన నిత్యావసర సరుకుల దుకాణంలో సరుకులు కొనుగోలు చేసేందుకు వచ్చిన ఆర్అండ్బి రిటైర్డు సూపరింటెండెంట్ పులుకూరి జయరావు తనచేతికి ఉన్న బంగారు ఉంగరాన్ని పొరపాటున షాపులో జారవిడుచుకున్నాడు. ఇంటికి వెళ్లి తన ఉంగరం పోయిన విషయాన్ని గమనించి షాపుకు వెళ్లి యజమాని మహేష్కు తెలిపాడు. గమనించిన షాపు యజమాని మహేష్ 4 రోజుల తరువాత షాపులోని వస్తువులను సర్దుతుండగా బంగారు ఉంగరం కనిపించడంతో పోగొట్టుకున్న వ్యక్తిని గుర్తించి సమాచారం తెలిపి అందచేసి అతని నిజాయితీని చాటుకున్నాడు. ఉంగరం తిరిగి ఇచ్చి తన నిజాయితీని చాటుకున్న యజమాని మహేష్ ను పలువురు అభినందించారు.

## జిల్లా టీడీపీ ప్రముఖులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన డీవీ, శాసనాల



అగ్ని న్యూస్, మార్కాపురం (జనవరి 01) :

మార్కాపురం ఎయంసీ మాజీ చైర్మన్ డీవీ కృష్ణారెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి శాసనాల వీర బ్రహ్మం లు నూతన సంవత్సరం సందర్భంగా జిల్లాలో ఉన్న ప్రముఖ టీడీపీ నాయకులను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాస్ రెడ్డిని,ఏపీ టూరిజం కార్పొరేషన్ చైర్మన్ నూకసాని బాలాజీ ని, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ ను, మాజీ మంత్రి సిద్ధ రాఘవరావు ని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.






# నూతన ఏడాదిలో ప్రజల జీవితాల్లో సంతోషాలు వెల్లివిరియాలి

## - మాజీ ఎమ్మెల్యే కేపీ నాగార్జున రెడ్డి



అగ్ని న్యూస్, గిద్దలూరు (జనవరి 01) :

నూతన ఏడాదిలో ప్రజల జీవితాల్లో సుఖ, సంతోషాలు వెల్లివిరియాలని మార్కాపురం మాజీ ఎమ్మెల్యే , గిద్దలూరు నియోజకవర్గ వైసీపీ ఇంచార్జి కేపీ నాగార్జున రెడ్డి ఆకాంక్షించారు. నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాల లోని వైసీపీ నాయకులు, కార్యకర్తలు అన్ని వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున వారి గిద్దలూరు పట్టణంలో ఉన్నా వైసీపీ కార్యాలయం నందు నాగార్జున రెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాగార్జునరెడ్డి మాట్లాడుతూ గత ఏడాది తీపి, చేదు సంఘటనలను జ్ఞాపకాలుగా పెట్టుకుని కొత్త ఆశలతో నూతన ఏడాది లో అభివృద్ధి వైపు సాగుదామని ఆయన ఆకాంక్షించారు.

